# రెజ్యూమె ఎలా ఉంటే బెటర్?

**ప్రశ్న:** మేడమ్... నేను 2014లో బిటెక్ కంప్యూటర్ సైన్స్(77%) పూర్తిచేశాను. అప్పటినుంచి నాకు పర్‌ఫెక్ట్‌గా సూట్ అయ్యే జాబ్ కోసం సెర్చ్ చేస్తున్నా ఫలితం లేదు. రెజ్యూమె చూసి రిక్రూటర్లు మనపై ఒక ఇంప్రెషన్ ఏర్పర్చుకుంటారని, దాన్నిబట్టే ఉద్యోగం రావడం, రాకపోవడం ఆధారపడి ఉంటాయని నా స్నేహితులు అంటున్నారు. ఇది నిజమేనా? కేవలం రెజ్యూమె చూసి రిక్రూటర్లు నిర్ణయం తీసుకుంటారా? రెజ్యూమె ఎలా ఉంటే జాబ్ ఈజీగా దొరుకుతుంది?

– మౌనిక, తెనాలి (ఇ-మెయిల్)

**జవాబు:** డియర్ మౌనిక! ఎవరికైనా పర్‌ఫెక్ట్‌గా సూట్ అయ్యే జాబ్ అంటూ ప్రత్యేకంగా ఏదీ ఉండదు. ఉద్యోగంలో చేరిన తర్వాత అది పర్‌ఫెక్ట్ కావడానికి, అందులో ఎదగడానికి ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలి. కాబట్టి అటువంటి ఉద్యోగం కోసం వెతికే బదులు నీ అర్హతలకు సరిపోయే జాబ్‌లో చేరడం ఉత్తమం. రెజ్యూమె విషయంలో నీ స్నేహితులు చెప్పిన దాంట్లో నిజం ఉంది. మంచి రెజ్యూమెలు మొదటిసారి చూడగానే రిక్రూటర్లపై ఎంతో కొంత ప్రభావం చూపిస్తాయి. నీ రెజ్యూమె కూడా అలా ఉండాలంటే కింది జాగ్రత్తలు తీసుకో.

- రెజ్యూమెలో ఆబ్జెక్టివ్ రాయడం చాలా అవసరం. చాలా మంది ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తుంటారు. నీ భవిష్యత్ లక్ష్యాలకు అక్షర రూపం ఇచ్చి ఒక పేరా రాయాలి.
- అకడమిక్ కెరీర్‌లో నీకు వచ్చిన మార్కుల పర్సెంటేజీలను ఆబ్జెక్టివ్ కింద భాగంలో వచ్చేలా హైలైట్ చేయాలి. ప్రత్యేకించి ఫ్రెషర్స్ విషయంలో ఈ విభాగానికి చాలా ప్రాధాన్యం ఉంది.
- నీకు వచ్చిన అవార్డులు, పనిచేసిన ప్రాజెక్టుల వివరాలను తర్వాత ఇవ్వాలి. ఇటువంటి అంశాలకు కూడా రిక్రూటర్లు ప్రయారిటీ ఇస్తున్నారు. వీటికి సంబంధించిన సర్టిఫికెట్లను ఇంటర్వ్యూ సమయంలో అడిగితే చూపించడానికి వీలుగా అందుబాటులో ఉంచుకోవాలి.

## Positive Talk



రేవతి తురగా,
ఇన్‌స్పిరేషనల్ స్పీకర్

- రెజ్యూమెలో నీ నైపుణ్యాలను వివరించేటప్పుడు యాక్షన్ వెర్బ్‌లను సందర్భానుసారంగా వాడటం మంచిది.
- అందరూ రాస్తున్నట్టు కాకుండా మీకు మాత్రమే ఉన్న ప్రత్యేకతలు, బలాలు రాయాలి. అవసరమైతే Strengths Finder 2.0 or MBTI వంటి టూల్స్ సహాయం తీసుకోవచ్చు.
- ఈ జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు రెజ్యూమె రాయడంలో మెలకువల గురించి వివరించే నిపుణుల సలహాలు కూడా తీసుకోవడం మంచిది.

జాబ్‌లో ఎదుగుదల, ఉద్యోగంలో ఇబ్బందులు, ఆఫీస్ టైం మేనేజ్‌మెంట్, పనిలో ఒత్తిడి తదితర జాబ్ రిలేటెడ్ ప్రాబ్లమ్స్‌కు ఇంటర్నేషనల్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్, తురగా రేవతి సమాధానాలు ఇస్తారు. పాజిటివ్ టాక్ శీర్షికలో 15 రోజులకు ఒకసారి వీటిని ప్రచురిస్తాం. టెక్ మహీంద్ర, జిఇ, విప్రో, ఒరాకిల్, డెలాయిట్, ఐఎస్‌బి, బీహెచ్‌ఈఎల్ తదితర టాప్ సంస్థలకు రేవతి సేవలందిస్తున్నారు. మీ సమస్యలను jobcorner@andhrajyothy.comకు మెయిల్ చేసి సమాధానం పొందవచ్చు.